హైదరాబాద్
12-9-2023
సంపుటి:08
సంచిక: 355
పేజీలు: 4
వెల: రూ.5/-

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## రష్యాకు రైల్లో కిమ్

**వ్లాడివోస్టోక్‌లో పుతిన్‌ను కలుసుకునే అవకాశం**

**ఒకట్రెండు రోజుల్లోనే వీరిద్దరి సమావేశం**

సియోల్: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జొంగ్ ఉన్ రష్యాకు పయన మయ్యారు. ఆయన తన సొంత బుల్లెట్ ప్రూఫ్ రైలులో ఆదివారం సాయంత్రం రాజధాని ప్యాంగాంగ్ వదిలివెళ్లారని దక్షిణ కొరియా వర్గాలు తెలిపాయి. మూడు రోజులపాటు జరిగే ఒక అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు పుతిన్ సోమవారం వ్లాడివోస్టోక్ వెళ్లారని, అక్కడే ఆయనతో కిమ్ సమావేశమవ్వొచ్చని చెబుతున్నారు. కిమ్ తమ దేశానికి వస్తున్నారంటూ రష్యా కూడా సోమవారం ధ్రువీకరించింది. అధ్యక్షుడు

2లో

## 100% స్థానిక కోటా సబబే

- కొత్త మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలపై
- జీవో 72ను సమర్థిస్తూ హైకోర్టు తీర్పు
- ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల పిటిషన్ల కొట్టివేత
- వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు హర్షం

హైదరాబాద్, ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు.. 2014 తర్వాత ఏర్పాటైన కొత్త కాలేజీల్లో 100% కన్వీనర్ కోటా సీట్లను తెలంగాణ స్థానిక విద్యార్థులకే కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. 100% స్థానిక కోటాపై ప్రభుత్వం జారీచేసిన జీవో 72ను సవాల్ చేస్తూ ఏపీ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది. జీవో 72 ప్రకారం.. తెలంగాణ ఆవిర్భావం తర్వాత స్థాపించిన 34 మెడికల్ కాలేజీల్లో 15% జాతీయస్థాయి కోటా(నేషనల్ పూల్)కు పోగా మిగిలిన 85% కన్వీనర్ కోటా సీట్లలో వందశాతం తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులకు

2లో



## అత్యంత కీలక వ్యూహాత్మక భాగస్వామి

**సౌదీ అరేబియాను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యాఖ్య**

**సౌదీ యువరాజు సల్మాన్ బిన్‌తో ద్వైపాక్షిక చర్చలు**



2లో



2లో

## బాబు అరెస్ట్‌పై కేసీఆర్ ఆరా!

- మినిట్ టూ మినిట్ అప్‌డేట్ తెలుసుకుంటున్న తెలంగాణ సీఎం
- సోషల్ మీడియా కామెంట్ల పరిశీలన
- ఏపీ వాళ్లకు ఫోన్ చేయించి మరీ ఆరా!

## పాలమూరుకు కేసీఆర్ చేసిందేంటి?



- వలసలు ఆగలేదు.. అభివృద్ధీ జరగలేదు : రేవంత్ రెడ్డి ధ్వజం
- కాంగ్రెస్‌లో చేరిన సీతా దయాకర్ రెడ్డి

హైదరాబాద్/చిన్నచింతకుంట, 'కేసీఆర్ పాలనలో పాలమూరు వలసలు ఆగలేదు.. అభివృద్ధీ జరగలేద'ని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. పాలమూరుకు అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిందేమిటని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్‌రెడ్డి సోమవారం గాంధీభవన్‌లో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెసలో చేరారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్ రెడ్డి ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పూర్తి కాని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామంటూ గొప్పలు చెబుతున్నారని, మొత్తం 31 పంపులకు

2లో



## బాబుకు ప్రాణహాని!


- వయసు, ఆరోగ్యాన్నీ పరిగణించాలి.. జైల్లో ఎన్ఎస్‌జీ భద్రత ఉండదు
- హౌస్ రిమాండ్‌లో ఉంచండి: సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా
- ఇంటి కంటే జైల్లోనే ఎక్కువ రక్షణ
- ఆయన ఆరోగ్యం బానే ఉంది: ఏఏజీ
- కోర్టు తీర్పు నేటికి వాయిదా
- కస్టడీ పిటిషన్‌పై నేడు విచారణ
- బాబుపై ఐఆర్‌ఆర్ కేసు తెరపైకి
- విచారించాలంటూ సీఐడీ పీటీ వారెంటు

విజయవాడ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాజమండ్రి సెంట్రల్ జైలులో ప్రాణహాని ఉందని ఆయన తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇంట్లోనే రిమాండ్ (హౌస్ రిమాండ్)లో ఉంచేందుకు అనుమతించాలని కోరారు. దీంతోపాటు ఆయన వయసు, ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హౌస్ రిమాండ్‌లో ఉంచాలన్న పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. చంద్రబాబుకు ఉన్న ప్రమాదాన్ని గుర్తించి కేంద్రం నేషనల్ సెక్యూరిటీ గ్రూపు (ఎన్ఎసజీ) కమేండోలతో భద్రత

2లో

## నిర్బంధాలు దాటుకుని...

### బాబు అరెస్టుపై నిరసనల వెల్లువ.. బంద్ ప్రశాంతం




- నేతల నిర్బంధం.. శ్రేణుల అరెస్టు
- అయినా తగ్గని టీడీపీ, సేన కార్యకర్తలు
- పోలీసులను ఛేదించుకుని ధర్నాల హోరు
- స్వచ్ఛందంగా షాపులు, స్కూళ్లు మూసివేత
- బలవంతంగా తెరిపించిన వైసీపీ నాయకులు
- అప్పటికప్పుడు సిబ్బంది, టీచర్లకు పిలుపు
- విద్యార్థుల్లేకుండా ఖాళీగానే కూర్చున్న టీచర్లు
- గుంటూరులో లాఠీతో మేయర్ హల్‌చల్
- పోలీసుల ఒత్తిడితో బస్సులు నడిపిన ఆర్టీసీ

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టుపై రాష్ట్ర బంద్‌కు సిద్ధమైన పార్టీ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ అణచివేశారు. పార్టీ నేతల ఇళ్లను ఆదివారం రాత్రి నుంచే ముట్టడించారు. క్రియాశీల కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. ఎంత అణచివేతకు దిగినా సోమవారం టీడీపీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకూ టీడీపీతోపాటు జనసేన, సీపీఐ, ఎమ్మార్పీఎస్, జై భీమ్ పార్టీ శ్రేణులు ప్రశాంతంగా నిరసన తెలిపారు. చంద్రబాబును అరెస్టు చేసిన సీఐడీ తీరును ఖండిస్తూ జై బాబు అంటూ నినాదాలు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ల వద్దకు చేరుకుని బస్సులు ఆపేందుకు ప్రయత్నించారు. కుప్పంలో బస్ డిపో ముందు బైఠాయించిన వారికి, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. పలు ప్రాంతాల్లో వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టడంతో ఒకచోట బస్సు అద్దాలు పగిలాయి. ఒంగోలు, కాకినాడ, విజయనగరం, పార్వతీపురం తదితర ప్రాంతాల్లో బస్సులు

2లో

## సంపాదకీయం



# మా సీమకూ కేసీఆర్ కావాలి

అస్తిత్వాన్ని ఆస్తిగా చేసుకొని బతికే మనుషులున్న రాయలసీమలో కరువు రాజ్యమేలుతున్నది. ఇప్పటివరకు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన ఏలికలెవ్వరూ రాయలసీమ దుస్థితిని మార్చలేకపోయారు. ఒకప్పుడు సీమలాగానే కరువుతో విలవిల్లాడిన తెలంగాణను సస్యశ్యామలం చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇక్కడికి వస్తేనే సీమ అభివృద్ధి చెందుతుందనిపిస్తున్నది. తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన కేసీఆర్ కావాలని, రావాలని దేశం అడుగుతున్నది. దేశంలో భాగమైన రాయలసీమ కూడా కేసీఆర్ రాక కోసం ఎదురుచూస్తున్నది. ఘనమైన చరిత్ర కలిగిన రాయలసీమలో బానిసత్వం విరాజిల్లుతున్నది. పట్టెడు కూడు కోసం ఎవరివో పగలు, ప్రతీకారాల కోసం సామాన్యులు బలవుతున్నారు. రత్నాలు అమ్మిన నేలలో నేడు రక్తం పారుతున్నది. సీమ ఉన్నత స్థితికి వస్తే తరాల నుంచి కాపాడుకుంటూ వచ్చిన బానిస వ్యవస్థ బద్ధలవుతుందని ఆ వ్యవస్థను భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నారు సీమ నాయకులు. కరువు రక్కసి ధాటికి పేదలు వలసబాట పట్టినా సీమ నాయకుల ఖద్దరు చొక్కాల ఇస్త్రీ మడత చెక్కు చెదరలేదు. కృష్ణా, తుంగభద్ర, కుందూ, పెన్న, భవనాసి నదులు చెంతనే ఉన్నా సీమ ప్రజల గొంతులు తడవడం లేదు. బీడు బారిన నేలల్లో విత్తనాలు పురుడు పోసుకోవడం లేదు. దశాబ్దాల కరువు అంతానికి పరిష్కారం దొరకడం లేదు. శ్రీబాగ్ ఒడంబడిక, పెద్ద మనుషుల ఒప్పందంతో సీమలోని పెద్ద మనుషులకు న్యాయం జరిగింది కానీ సామాన్యులకు జరగలేదు. బ్రిటీష్‌వారు నిర్మించిన కేసీ కాలువ మినహాయించి ఇప్పటివరకు పాలకులెవరూ చెరువులు, రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టలేదు. పోతిరెడ్డిపాడు నుంచి తెలుగు గంగ పేరుతో చెన్నైకు నీళ్లిస్తున్నారు కానీ కరువుకు పర్యాయ పదంగా మారిన సీమ అభివృద్ధి గురించి ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి గానీ, ముఖ్య నాయకులు గానీ ఆలోచించ లేదు. కరువుతో రాజకీయం చేస్తున్న రాజకీయ నాయకుల నుంచి రాయలసీమకు విముక్తి కావాలి. చిత్తశుద్ధి లేని రాజకీయం అభివృద్ధిని కోరుకోదు, అందుకే సీమకు కేసీఆర్ కావాలి. పాడి పంటలు ఉంటే సీమ పచ్చగా ఉంటుంది. బీడు భూములు పచ్చగా ఉండాలంటే నదులు వాటిని తడపాలి. ఒకప్పుడు వలసలకు నిలయమైన తెలంగాణలో ఎడారిని తలపించే బీడు భూముల్లో నేడు పచ్చని పైరులు మణిహారంగా ఉన్నాయి. ధాన్యం రాశులతో తెలంగాణ తులతూగుతున్నది. గోదావరి, కృష్ణా పరవళ్లతో బీడు భూములు సాగులోకి వచ్చాయి. రాష్ట్రంలోని ప్రతి గుంట భూమికీ సాగునీరు అందుతుండటంతో రైతు రాజుగా మారాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఐదేండ్ల తర్వాత నుంచి ఇతర రాష్ట్రాల ప్రజలు ఉపాధి కోసం తెలంగాణకు వలస వస్తున్నారు. దీన్ని బట్టి తెలంగాణ వృద్ధి రేటు ఎలా ఉందో అర్థమవుతున్నది. ప్రజలకు మేలు చేయాలనే చిత్తశుద్ధి కలిగిన నాయకుడి నాయకత్వంలో రాష్ట్రం ఉంటే భవిష్యత్తు బంగారుమయం అవుతుందని కేసీఆర్‌ను చూస్తే తెలుస్తుంది. పెద్దగా సారం లేని భూముల్లో సైతం సిరులు పండిస్తున్న అభివృద్ధిని తెలంగాణలో మాత్రమే చూస్తున్నాం. ఒదుకే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పితామహుడుగా కేసీఆర్ ప్రశంసలు అందుకుంటున్నారు. గతంలో తెలంగాణలో నదులు నడక దూరంలో ఉన్నా పొలాలకు సాగునీరు దరి చేరలేదు. పాలకులు సాగునీటి పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ఎన్నికల అవసరాలను తీర్చుకొనేవారు. ప్రాజెక్టులు పూర్తి చేయడానికి కొన్ని దశాబ్దాలు పట్టేది. కాలువలు తవ్వినా నీటిని నిల్వచేసే రిజర్వాయర్లు, చెరువులు లేకపోవడంతో రైతులు వంతుల వారీగా పొలాలను తడుపుకొనేందుకు కుస్తీ పట్టేవారు. ఇలాంటి రాష్ట్రంలో కేసీఆర్ రాకతో స్థితిగతులు సంపూర్ణంగా మారాయి. కేసీఆర్ కాకుండా మరెవరు అధికారంలోకి వచ్చినా తెలంగాణ అంధకారంలోనే ఉండి, అభివృద్ధి మసకబారేది. కేసీఆర్ ముందుచూపుతో చెరువుల పూడికలు తీయించి, కాలువలకు మరమ్మతులు చేయించి, పెండింగ్ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడంతో వ్యవసాయానికి తగినంత సాగునీరు అందుబాటులోకి వచ్చింది. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు అతిపెద్ద రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి పదేండ్లలోనే తెలంగాణ దశ దిశను మార్చారు. అపర భగీరథుడిగా మారిన కేసీఆర్ ఇంటింటికీ తాగునీరందించి ప్రజల దాహం తీర్చుతున్నారు. కేసీఆర్ కలల ప్రాజెక్టులకు కూత వేటు దూరంలో ఉన్న సీమలో కరువు కోరలు చాచింది. రాయలసీమలో సాగునీటి కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీగా ఫొటో ఎగ్జిబిషన్ పెట్టుకుంటున్నారంటే వారి చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తున్నది. సీమవాసుల గొంతు తడపని, పొలాలకు సాగునీరు అందివ్వలేని కృష్ణా, తుంగభద్ర నదుల పరవళ్లు ఎక్కడికి వెళ్తున్నాయనేది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. గతంలో తెలంగాణ వెనుకుబాటుతనాన్ని రూపు మాపుతామని ప్రపంచ బ్యాంకులో అప్పులు తెచ్చిన పాలకులు, ఇప్పుడు రాయలసీమ వెనుకుబాటుతనాన్ని చూపించి అప్పులు తెస్తూ రాజకీయాలు చేస్తున్నారు. కరువుతో రాజకీయాలు చేసే నాయకులకు చిత్తశుద్ధి అంటే ఏమిటో తెలియాలంటే కేసీఆర్ రాయలసీమలో అడుగుపెట్టాలి. ఇక్కడి కరువు పోవాలంటే రాయలసీమకు కేసీఆర్ కావాలి. పుష్కలంగా ఉన్న వనరులను దోచుకోవడం కోసం ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తూ కరువును శాశ్వతంగా ఉంచాలనుకొనే నాయకుల చెర నుంచి సీమకు విముక్తి కావాలంటే కేసీఆర్ రావాలి.

# 100% స్థానిక కోటా సబబే

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉంటాయి. అదేసమయంలో.. తెలంగాణ ఏర్పాటుకు ముందున్న 20 వైద్య కళాశాలల్లో మాత్రం 15% అన్‌రిజర్వుడు కోటా(తెలంగాణ, ఏపీ విద్యార్థులకు కలిపి) కొనసాగుతుంది. 15% అన్‌రిజర్వుడు కోటా కూడా ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం పదేళ్లకే మాత్రమే.. అంటే 2024 జూన్ 1 వరకే అమలులో ఉంటుంది. ఆ తర్వాత ఆ కోటా రద్దవుతుంది. ఆ 15% సీట్లు కూడా తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులకే లభిస్తాయి. ఈ జీవోను సవాల్ చేస్తూ ఏపీకి చెందిన 70 మంది విద్యార్థులు వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు వాదనలను వినిపిస్తూ.. జీవో 72 రాష్ట్రపతి ఉత్తర్వులకు, ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 95కి విరుద్ధమని పేర్కొన్నారు. 2014 జూన్ 2 నుంచి 2024 జూన్ 1 వరకు ఉమ్మడి కోటాను యథాతథంగా అమలు చేయాల్సిందేనన్నారు. కొత్త కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్లు వందశాతం స్థానికులకే ఇవ్వడం చెల్లదని వివరించారు. ప్రభుత్వం, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ తరఫున అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, న్యాయవాది ప్రభాకర్‌రావు వాదనలను వినిపిస్తూ.. ఆర్టికల్ 371(డీ) ప్రకారం స్థానిక రిజర్వేషన్‌లు పొందేహక్కు రాష్ట్ర విద్యార్థులకు ఉందని గుర్తుచేశారు. విభజనకు ముందున్న 20 కాలేజీల్లో ఉమ్మడి కోటా అమలవుతోందని వివరించారు. కొత్త కాలేజీల్లోనూ 15% సీట్లు నీట్ ఆలిండియా పూల్‌కు వెళ్తున్నాయని.. 85% సీట్లే స్థానికులకు మిగులుతున్నాయని తెలిపారు. ఆలిండియా కోటాలో ఏపీ విద్యార్థులు సైతం పోటీపడవచ్చని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం సైతం ఇలాంటి జీవోలను తీసుకొచ్చిందని వివరించారు. వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం.. తెలంగాణ మెడికల్ అండ్ డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్-2017ను సవరణ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందా? జీవో 72 ద్వారా రూల్స్‌లో చేసిన సవరణలు రాష్ట్రపతి ఉత్తర్వులు-1974కు విరుద్ధంగా ఉన్నాయా? జీవో 72 ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 95కు విరుద్ధంగా ఉందా? 2014 తర్వాత ఏర్పడిన కాలేజీల్లో కన్వీనర్ కోటాలోని 85% సీట్లలో వంద శాతం స్థానిక రిజర్వేషన్ అమలు చేయవచ్చా? అన్న అంశాలను పరిశీలించింది. తెలంగాణ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్-1983 ప్రకారం ప్రభుత్వం మెడికల్ అడ్మిషన్ రూల్స్ రూపొందించిందని.. ఆ రూల్స్‌ను సవరించే అధికారం ప్రభుత్వానికి ఉందని ధర్మాసనం పేర్కొంది. వాస్తవానికి కన్వీనర్ కోటాలో వంద శాతం సీట్లు స్థానికులకు కేటాయించలేదని.. 15% ఆలిండియా కోటా పోగా.. మిగిలిన 85% సీట్లలో వందశాతం సీట్లను స్థానికులకు కేటాయించారని వ్యాఖ్యానించింది. ఆర్టికల్ 371డీ ద్వారా దఖలుపడ్డ అధికారాల మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు(ఏపీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రెగ్యులేషన్ ఆఫ్ అడ్మిషన్స్ ఆర్డర్-1974) వెలువడ్డాయని..వీటి ప్రకారం ఉమ్మడి ఏపీ రాష్ట్రాన్ని ఉస్మానియా, ఆంధ్రా, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీల పరిధిలో లోకల్ ఏరియాలుగా గుర్తించారని గుర్తుచేసింది. దాంతో.. కన్వీనర్ కోటాలో 85% స్థానికులకు కేటాయించడం రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధం కాదని స్పష్టం చేసింది. మిగిలిన 15% సీట్లలో ఏపీ సహా ఇతర రాష్ట్రాల విద్యార్థులు పోటీపడవచ్చని.. ఈ మేరకు 15% అఖిలభారత కోటాలో ఎన్ని సీట్లు ఉన్నాయనే విషయాన్ని నోటిఫై చేయాలని కాళోజీ హెల్త్ యూనివర్సిటీకి ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు ఏపీ విద్యార్థుల పిటిషన్లను కొట్టివేస్తూ.. తుది తీర్పును వెలువరించింది. ఈ తీర్పుపట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు.

హైకోర్టు తీర్పు శుభపరిణామమని 'ఎక్స్'లో పేర్కొంటూ.. తెలంగాణ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం జిల్లాకో వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తూ.. వాటిల్లో స్థానిక విద్యార్థులకే అవకాశం దక్కేలా తీసుకున్న నిర్ణయం సరైందేనని ఈ తీర్పుతో స్పష్టమైందన్నారు. హైకోర్టు తాజాతీర్పుతో మరో 520 సీట్లు వస్తాయన్నారు. 1,820 సీట్లు స్థానికులకే దక్కడం దాదాపు 20 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సమానమని వివరించారు. కాగా, ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్ ఉన్న విద్యార్థులకు గ్రేస్‌మార్కులు కల్పిస్తూ ప్రభుత్వం జీవో 75ను విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ మెడికల్ అండ్ డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్-2017కు సవరణ చేసింది. ఈ కోటాలో ఏ, సీ సర్టిఫికెట్ కలిగిన వారిని తొలగించడంపై పలువురు విద్యార్థులు హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌లను కొట్టేసిన హైకోర్టు.. ప్రభుత్వ జీవోను సమర్థించింది. ఎంబీబీఎస్, బీడీఎస్ అనేవి యూజీ కోర్సులని, ఇంటర్మీడియట్ స్థాయిలో ఎన్‌సీసీ క్యాంపుల్లో పాల్గొని, బీ సర్టిఫికెట్ సంపాదించిన వారే అర్హులని తేల్చిచెప్పింది.

# నిర్బంధాలు దాటుకుని..

(మొదటి పేజీ తరువాయి)

నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ఇబ్బంది పడ్డారు. అయితే పోలీసులు దగ్గరుండి బలవంతంగా బస్సులను బయటకు తియించి నడిపించారు. పలుచోట్ల ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా, పోలీసులు, వైసీపీ నేతలు వాటిని బలవంతంగా తెరిపించారు. దీంతో విద్యార్థులు లేక పోయినా అప్పటికప్పుడు సిబ్బంది, టీచర్లకు ఫోన్లు చేసి సొంత వాహనాలపై రప్పించి స్కూళ్లలో ఖాళీగా కూర్చోబెట్టారు. పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు జిల్లాల్లో పరిస్థితిని ఎస్పీలతో సమీక్షించి ఎప్పటికప్పుడు పరిస్థితిని డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డికి తెలియజేశారు. శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని, హింస, విధ్వంసం జరగలేదని చెప్పారు. ప్రతిపక్షాలు బంద్‌కు పిలుపునిచ్చినా రాష్ట్రంలో ఎక్కడా పరిస్థితి చేయిదాటలేదని డీజీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.గృహ నిర్బం?ధాల్లో నేతలు..

డీజీపీ కార్యాలయం నుంచి కీలక సూచనలతో కూడిన ఆదేశాలు అందడంతో నేతలను ముందు రోజు సాయంత్రమే గృహ నిర్బంధాలకు గురిచేశారు. మామూలు కార్యకర్తలను సైతం ఇళ్లవద్ద కెళ్లి తీసుకెళ్లిన ఖాకీలు ఎవ్వరినీ రోడ్డుపైకి రాకుండా చేశారు. దీంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు, ప్రతిపక్ష పార్టీ నేతలకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. కార్యకర్తలు రోడ్డెక్కి టైర్లు కాల్చి, ముఖ్యమంత్రి జగన్ డౌన్ డౌన్ అంటూ నినదించారు. టీడీపీ బంద్‌కు మద్దతు పలికిన జనసేన నేతల్ని సైతం పోలీసులు అడ్డుకున్నారు. గుంటూరులో వైసీపీ మేయర్‌తో పాటు టీడీపీ తరఫున గెలిచి వైసీపీతో అంటకాగుతున్న ఎమ్మెల్యే మద్దాలి గిరి లాఠీలు పట్టుకుని హల్ చల్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 144సెక్షన్ అమల్లో ఉందంటూ ప్రతిపక్షాలను ముందురోజే హెచ్చరించిన పోలీసులు చంద్రబాబు అరెస్టుపై అధికార పార్టీ నేతలు ఆదివారం సాయంత్రం చేసుకున్న సంబరాలను అడ్డుకోలేదు.

చావుకు వెళ్లినా వదల్లేదు..

ముఖ్యనేతలు, ద్వితీయ స్థాయి నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసినా రాష్ట్రమంతా ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. రాజమహేంద్రవరం చరిత్రలో ఏనాడూ లేని విధంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ బంద్‌కు మద్దతు ఇచ్చింది. తూర్పుగోదావరి జిల్లాలో ప్రతీ గ్రామంలోనూ బంద్ వాతావరణం కనిపించింది. ఆర్టీసీ బస్సులను పోలీసులను నడిపించారు. విజయనగరం జిల్లాలో... ఉదయం 5.30 గంటల నుంచే ఆర్టీసీ బస్సులు ఆగిపోయాయి. ఎస్.కోటలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని పోలీసులు గృహ నిర్బంధంలోనే ఉంచారు. విజయనగరంలో చనిపోయిన టీడీపీ అభిమాని అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బయలుదేరిన ఓ నాయకుడ్ని పోలీసులు ఇబ్బందిపెట్టారు. ఆయనను సాయంత్రం వరకు కానిస్టేబుల్ అనుసరించాడు. బాపట్ల జిల్లా అద్దంకిలో నిరసనకు దిగిన ఎమ్మెల్యే రవికుమార్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. చీరాల టీడీపీ ఇన్‌చార్జి కొండయ్యను ఉదయం నుంచే గృహనిర్బంధం చేశారు. మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయం వద్ద రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ 'పిచ్చోడు లండన్‌కు మంచోడు జైలుకు.. ఇది కథా రాజారెడ్డి రాజ్యాంగం' అనే ప్లకార్డును ప్రదర్శించారు.

# అత్యంత కీలక వ్యూహాత్మక భాగస్వామి

న్యూఢిల్లీ: జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా దేశ రాజధానికి విచ్చేసిన సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ బిన్ అబ్దుల్‌అజీజ్ అల్%--%సౌద్‌తో సోమవారం ప్రధాని మోదీ విస్తృతస్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అంతకుముందు ఉదయం ఆయనకు రాష్ట్రపతిభవన్‌లో రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు సాదర స్వాగతం పలికారు. తర్వాత ఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్‌లో సల్మాన్ బిన్, మోదీ ద్వైపాక్షిక చర్చల తర్వాత మోదీ మాట్లాడారు.

ఈ ప్రాంతంతోపాటు ప్రపంచ సుస్థిరతకు, సంక్షేమానికి భారత్%--%సౌదీ అరేబియా వ్యూహాత్మక భాగస్వామ్యం ఎంతో కీలకం. భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగిస్తున్న దేశాల్లో సౌదీ అరేబియా కూడా ఒకటి. రెండు దేశాలు కాలానుగుణంగా సత్సంబంధాలను సుదృఢం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాయి' అని మోదీ అన్నారు. సోమవారం ఇండియా%--%సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలి తొలి భేటీలో ద్వైపాక్షిక బంధంపై ఇద్దరు అగ్రనేతలూ సమీక్ష జరిపారు.

రక్షణ, ఇంధన భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ప్రజారోగ్యం, ఆహార భద్రత, సంస్కృతి, సంక్షేమం తదితర అంశాలు మండలి తొలి భేటీలో చర్చకొచ్చాయని విదేశాంగ శాఖ కార్యదర్శి అరిందర్ బాగ్చీ 'ఎక్స్'లో ట్వీట్‌చేశారు. 'దేశాల దగ్గరి బంధాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు అనువైన కొన్ని మార్గాలను అన్వేషించాం. ఇకపై మా భాగస్వామ్యం నూతనోత్సాహంతో కొత్త మలుపు తీసుకోనుంది. గ్రిడ్‌ల అనుసంధానం, పునరుత్పాదక ఇంధన వనరులు, సెమీ కండక్టర్లు, సరకు రవాణా గొలుసు తదితర కీలక అంశాలపైనా చర్చలు జరిపాం. చర్చలు ఫలప్రదంగా సాగాయి.' అని మోదీ వ్యాఖ్యానించారు.

**సంక్లిష్ట అంశాల్లో భాగస్వామ్యం పెంపుకోసం..**

ఇరు దేశాల మధ్య సంక్లిష్టంగా మారిన కొన్ని అంశాల్లో సందిగ్ధతను తొలగించుకునేందుకు ఇండియా%--%సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలిని నెలకొల్పాలని 2019 ఏడాదిలో నిర్ణయించారు. జీ20 సదస్సు తర్వాత భారత్‌లో సల్మాన్ బిన్ అధికారిక పర్యటన కొనసాగిస్తున్నారు. ' భారత్‌కు రావడం ఆనందంగా ఉంది. జీ20 సదస్సుకు విజయవంతంగా నిర్వహించినందుకు భారత్‌కు నా అభినందనలు. విశ్వ శ్రేయస్సు కోసం జీ20 సదస్సులో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. మోదీతో చర్చలు ఫలవంతంగా సాగాయి. మా రెండు దేశాల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇకమీదటా కలిసి పనిచేస్తాం' అని సల్మాన్ వ్యాఖ్యానించారు. మధ్య ప్రాచ్యంలో భారత్‌కు సౌదీ అరేబియా దేశం అత్యంత కీలకమైంది. గత కొన్నేళ్లలో ఈ రెండు దేశాల మధ్య మరింత మెరుగైన సత్సంబంధాలు ఏర్పడ్డాయి. రక్షణ, భద్రత సంబంధ అంశాలపై ఎక్కువగా దృష్టిపెట్టాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్యం జీవితకాల గరిష్టానికి చేరుకున్న వేళ సల్మాన్ బిన్ భారత్‌లో పర్యటించడం గమనార్హం. 2022%--%23 ఆర్థిక సంవత్సరంలో భారత్-సౌదీ వాణిజ్య వ్యాపారం విలువ ఏకంగా 52.75 బిలియన్ డాలర్లకు చేరుకోవడం విశేషం. భారత్‌కు సౌదీ నాలుగో అతిపెద్ద వాణిజ్యభాగస్వామిగా కొనసాగుతోంది.

# పాలమూరుకు కేసీఆర్ చేసిందేంటి?

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క పంపుతోనే ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారన్నారు. కాగా, సర్జికల్ దాడుల గురించి పదే పదే మాట్లాడే ప్రధాని మోదీ సైనికుల సంక్షేమానికి మాత్రం చేసిందేమీ లేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఇందిరా భవన్‌లో తెలంగాణ మాజీ సైనికోద్యోగుల సెల్ సమావేశం జరిగింది. రేవంత్ రెడ్డితో పాటు ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆలిండియా మాజీ సైనికోద్యోగుల సెల్ చైర్మన్ రోహిత్ చౌదరి, రాష్ట్ర చైర్మన్ రాజేందర్ పాల్గొన్నారు. కాగా, దళిత, బీసీ బంధు పథకాల్లో కమీషన్ల పేరుతో దోపిడీ చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్‌ను ఓ లేఖలో కోరారు.

**కాంగ్రెస్ విజయభేరి సభాస్థలి వద్ద భూమిపూజ**

మహేశ్వరం/హైదరాబాద్: ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధి తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభాస్థలం వద్ద సోమవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే భూమిపూజ నిర్వహించారు.

# రష్యాకు రైల్లో కిమ్

(మొదటి పేజీ తరువాయి)

పుతిన్ ఆహ్వానం మేరకు త్వరలో కిమ్ రానున్నారని క్రెమ్లిన్ అధికార వెబ్‌సైట్ పేర్కొంది. పుతిన్, కిమ్‌లు త్వరలో కలుసుకుంటారని ఉత్తరకొరియా అధికార వార్తా సంస్థ కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ కూడా తెలిపింది. 'రష్యా పర్యటనలో కామ్రేడ్ కిమ్ జొంగ్ ఉన్, కామ్రేడ్ పుతిన్‌తో చర్చలు జరుపుతారు'అని పేర్కొంది. అయితే, ఈ భేటీ ఎప్పుడు, ఎక్కడ ఉంటుందనే వివరాలు మాత్రం వెల్లడించలేదు. కిమ్ విదేశీ పర్యటనలకు వినియోగించే ఆకుపచ్చ బోగీలతో కూడిన బుల్లెట్ ప్రూఫ్ రైలును రష్యా సరిహద్దుల్లోని ఉత్తరకొరియా రైల్వే స్టేషన్‌లో ఉండగా గుర్తించినట్లు అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. ఉక్రెయిన్‌తో ఏడాదిన్నరగా కొనసాగుతున్న యుద్ధానికి అవసరమైన ఆయుధాల కొనుగోలుకు కిమ్‌తో పుతిన్ ఒప్పందం కుదుర్చుకునేందుకు అవకాశాలున్నాయన్నది పశ్చిమదేశాల అంచనా. కోవిడ్ మహమ్మారి ప్రబలిన దాదాపు నాలుగేళ్ల తర్వాత కిమ్ మొట్టమొదటి విదేశీ పర్యటన ఇదే. గతంలో 2019లో మొదటిసారిగా వ్లాడివోస్టోక్‌లో పుతిన్‌తో సమావేశమైనప్పుడు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లతో సమావేశాలకు రైలులో వెళ్లినట్లుగానే ఈసారీ కిమ్ రష్యాకు రైలులోనే బయలుదేరారు. సొంత రైలులోనే విదేశీ పర్యటనలు చేసిన దివంగత పాలకుడు, తన తండ్రి పాటించిన సంప్రదాయాన్ని కిమ్ కూడా కొనసాగిస్తున్నారు. ఈ రైలుకు 20 బుల్లెట్ ప్రూఫ్ బోగీలుంటాయి. దీనివల్ల సాధారణ రైళ్ల కంటే ఇది ఎక్కువ బరువుంటుంది.

# ఆర్టీసీఉద్యోగి ఆత్మహత్య చేసుకుంటే కారుణ్య నియామకం వర్తించదు.

- SBT స్కీం క్రింద ఎక్స్గ్రేషియా రాదు
- సర్క్యులర్లను కోట్ చేస్తూ తాజాగా ఆదేశాలు
- ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం వేళ కొర్రీలు
- అసలు ఆత్మహత్యలకు కారణం ఎవరు

**నగాం సమ సమాజం:** సర్వీసులో ఉన్న ఉద్యోగి ఆత్మహత్య చేసుకుంటే ఆ ఉద్యోగి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం పొందే అర్హత లేదని తేల్చి చెప్పింది. మానిటరీ బెనిఫిట్ కింద ఆయా కేసును బట్టి కుటుంబ సభ్యులకూ నగదును మాత్రమే అందిస్తామని చెప్పింది.ఉద్యోగి సర్వీసులో ఉండగా సహజ మరణం పొందితేనే కారుణ్య నియామకం (బ్రెడ్ విన్నర్ స్కీం) క్రింద కుటుంబ సభ్యులలో అర్హులైన ఒకరికి ఉద్యోగం ఇవ్వనున్నట్లు పేర్కొంది. తాజాగా 2008లో జారీ చేసిన సర్క్యులర్ ను కాదని కొత్త సర్క్యులర్ను జారీ చేసింది. కింద చనిపోయిన ఉద్యోగులకు అందించే ఎక్స్గ్రేషియాను సైతం సర్వీసులో ఉండగా ఆత్మహత్య చేసుకున్న ఉద్యోగుల కుటుంబాలకు అందించడం సాధ్యం కాదని ఈ సర్క్యులర్లో తేల్చి చెప్పింది. ఇవి కాకుండా EDLIF ,SRBS కూడా సెటిల్మెంట్ రూపంలో అందించనున్నట్లు వెల్లడించింది, ప్రస్తుతం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్న సందర్భంలో పాత సర్క్యులర్లను కోటి చేస్తూ ఆర్టీసీ కొత్త సర్క్యులర్ జారీ చేయడం గందరగోళంగాను, చర్చనీయాంశంగా మారింది. **నేపథ్యం:** సాధారణంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వ సంస్థల్లో కారుణ్య నియామకానికి అవకాశం ఉంది ఆర్టీసీలో కూడా అది అమల్లో ఉంది కొన్నేళ్లుగా ఆర్టీసీ ఆర్థిక స్థితిగతులు బాగా లేకపోవడంతో పాటు ఖాళీలు లేవన్న సాకుతో కారుణ్య నియామకాలను పెండింగ్లో పెట్టింది కానీ ఆ వెసులుబాటు అమల్లోనే ఉంది 2019లో 55 రోజుల సుదీర్ఘకాలం పాటు ఆర్టీసీ సమ్మె జరిగిన సమయంలో కొందరు ప్రభుత్వ యాజమాన్య వైఖరికి ఆందోళనకు గురై మనస్తాపం చెంది ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అట్టి సందర్భంలో ప్రభుత్వం యాజమాన్యం అప్పట్లో కారుణ్య నియామకాలకు అనుమతించింది కానీ ఇప్పుడు సాధ్యం కాదు అని స్పష్టం చేస్తూ circular జారీ చేయడం గమనార్హం. SBT ?100,SRBS ?250 ఆర్టీసీ ఉద్యోగులు ప్రతినెల వేతనం నుండి ఈ పథకాల క్రింద ట్రస్ట్ కు జమ చేస్తారు. ప్రస్తుతం ఆర్టీసీ స్వయంగా ఈ పథకాలు నిర్వహిస్తుంది. పదవీ విరమణ పొందినప్పుడు వారు నెల నెల చెల్లిస్తూ పోగు చేసిన మొత్తాన్ని వడ్డీతో సహా కలిపి సంస్థ చెల్లిస్తుంది. ఒకవేళ ఉద్యోగి సర్వీస్ పూర్తికాకుండానే మరణిస్తే ఆ మొత్తం తో పాటు రూపాయలు లక్షన్నర ఎక్స్గ్రేషియా కూడా చెల్లిస్తుంది. ఈ సర్క్యులర్ వల్ల ఇప్పుడు ఆత్మహత్య చేసుకున్న ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా చెల్లించడం సాధ్యం కాదని ఆర్టీసీ తేల్చి చెప్పింది

అసలు కార్మికులు కోరుకునేది ఏమిటి?

**ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు?**

2019 సందర్భంగా సమ్మె తరువాత కార్మికులపై అణిచివేత ధోరణి ఎక్కువైంది. సంఘాలు లేవనే అనధికార,మౌఖిక ఆదేశాలు ఉండడం వల్ల స్థానికంగా కార్మికుల సమస్యలను పట్టించుకునే నాథుడే లేడు. ప్రస్తుతం ప్రభుత్వ యాజమాన్య అనుకూలురకు వరకు మాత్రమే కొంచెం వెసులుబాటు ఉంది మిగతా వాళ్ళ పరిస్థితి బానిసల్లాగా ఉంది. 2013లో అప్పటి పరిస్థితులను బట్టి %జూతీఎ% నిర్ణయించడం జరిగింది పదేళ్లు గడుస్తున్న అప్పటికిని అదే జీతంతో పనిచేయడం దాన్నే సర్దుబాటు చేసుకోవడం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడం బ్యాంకులను ఆశ్రయించడం %జుఎఱ% సకాలంలో చెల్లించకపోవడం 2013 నుండి 2023 వరకు దాదాపు నిత్యావసర వస్తువులు 250 శాతం పైకి ఎగబాకాయి జీతం మాత్రం 2013 నాటిదే. ఆర్టీసీ ఉద్యోగి నిత్య జీవితం చాలా దుర్భరంగా మారింది .స్కూల్. కాలేజ్ ఫీజులు ఇంటి కిరాయిలు ఇంటిమెయింటెనెన్స్, BANK EMIలు చెల్లించలేక ఓవర్ టైం డ్యూటీలు చేస్తూ జీవనం వెళ్లదీస్తున్నారు. దీనివల్ల బీపీలు షుగర్లు హార్ట్ ఎటాక్ లు, సొంతవారు చనిపోయిన వాట్సప్ ఫోటో చూస్తేనే లీవ్ల ఇవ్వడం ,వారినిఆత్మహత్య చేసుకునే వైపు ప్రభుత్వం యాజమాన్యమే నెట్టివేస్తుంది ప్రతి ఉద్యోగి స్వేచ్ఛగా సేవలందించడానికి తగిన అవకాశం కల్పించకుండా కావలసిన మౌలిక ఏర్పాట్లు చేయకుండా కార్మికులను ఏకాకి చేయడం వల్లనే చాలామంది కార్మికులు ఆత్మహత్య వైపు నెట్టివేయబడుతున్నారు అని ఆర్టీసీ కార్మికుల ఆందోళన వెలిగిచ్చుతున్నారు వెంటనే పాత సర్కులర్ ను అమలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు వెంటనే ఆర్టీసీ కార్మిక నాయకులు తెలియజేసిన అన్ని అంశాలను సానుకూలంగా పరిష్కరించి మేము ఇంకా ఎక్కువ సమాజానికి సేవ చేయడానికి ఆర్టీసీని మిక్కిలి బలోపేతం చేసి మళ్లీ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించే విధంగా కష్టపడతామని అభిప్రాయం వెలిబచ్చుతున్నారు స్తున్నారు కానిస్టేబుల్ రవీందర్ విషయంలో ఏ విధంగానైతే వేధింపులకు గురి చేసిన వారి పైనచర్యలకు సిఫారసు చేసిందో,అదే విధంగా ఆర్టిసి లో వేధింపులకు గురి చేసే అధికారులపై అదేవిధంగా చర్యలకు ఉపక్రమించినట్లయితే కొంతవరకు ఇటువంటి విధానాన్ని కట్టడి చేయవచ్చని ఆర్టీసీ ఉద్యోగులు అభిప్రాయ పడుతన్నారు

## వడ్డెర వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని పట్నం ఎమ్మెల్యేకు వినతి

**సమ సమాజం ఇబ్రహీంపట్నం :** వడ్డెర వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి వినతిపత్రం వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం.వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ లు మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన వృత్తులలో వడ్డెర వృత్తి ఒక్కటన్నారు. పని చేసేటప్పుడు వడ్డెరవృత్తిదారులు కాళ్లు, చేతులు విరిగి వికలాంగులుగా మారుతున్నారు. కంప్రెసర్ పనులు, వడ్డెర వృత్తి చేసే సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తమ కనీసం భీమా పథకం కల్పించాలని కోరారు. అంతే కాకుండా వడ్డెరులకు భవనం కోసం 500 గజాల స్థలం తుర్కయాంజాల్ లోకేటాయించాలని కోరారు. అర్హులైన వడ్డెర వృత్తిదారులకు డబల్ బెడ్ రూమ్ లు, ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన వడ్డెర వృత్తిదారులకు 3000 వేల రూపాయల ఫించను ఇవ్వాలని కోరారు. అనంతరం తుర్కయాంజాల్ మున్సిపల్ అధ్యక్షులు నర్ర.పాండు మాట్లాడుతూ గుట్టలు, క్వారీ లపై పూర్తి హక్కులు వడ్డెర వృత్తిదారుల కే ఇవ్వాలని డిమాండ్ చేశారు.



వడ్డెర వృత్తిదారుల సమస్యల పరిష్కారం అయ్యేంత నిరంతరం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సీనీయర్ నాయకులు గండికోట.సత్యం, నర్ర.శ్రీధర్, వేముల వాసు ఇరగదీన్ల కొండల్ ఇరగదీళ్ల రమేష్ ఓర్సు శ్రీను వేముల మల్లేష్

## చానిపోయడు అనుకున్న వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమం గట్టుగిరి

**మహేశ్వరం సమ సమాజం:** ఆంధ్రప్రదేశ్,తూర్పుగోదావరి జిల్లా,అల్లవరం మండలం, పల్లిపాలెం నివాసి అయిన అప్పలస్వామి వయస్సు 60సం,,లు కార్పెంటర్ గా పనిచేస్తుండేవాడు అయిదు నెలల క్రితం పనికోసం హైదరాబాద్ కు వచ్చి సోదరునితో కలిసి కొండాపూర్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగ్ లో కార్పెంటర్ గా పనిచేస్తున్నాడు. ఒకరోజు కిరాణాషాపు దగ్గరకు వెళ్తున్నానని చెప్పి తిరిగి మళ్ళీరాలేదు.అతని ఆచూకీ కోసం కుటుంబసభ్యులు ఎంత వెతికిన ఫలితం లేకపోయింది.గచ్చిబౌలి పోలీసు స్టేషన్ లో మిస్సింగ్ కేస్ నమోదు చేయడం జరిగింది.అయితే నాలుగు నెలల క్రితం తుర్కయాంజల్ ప్రాంతంలో మతిస్థిమితం సరిగ్గాలేక మాసిన బట్టలతో పెరిగిన జుట్టు,గడ్డంతో తిరుగుతుండగా స్థానికుల సమాచారంతో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఫౌండర్ గట్టు గిరి అప్పలస్వామిని ఆశ్రమంలో ఆశ్రయం కల్పించి అతనికి అన్నిరకాల వసతులు కల్పించి ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చికిత్స ను అందించి అతని ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత అతని కుటుంబసభ్యుల వివరాలు కనుకొని వారి తమ్ముడు ఓలేటి సత్తిబాబుకు సమాచారం అందించగా సోమవారం నాదర్గుల్ మాతృదేవోభవ అనాధ ఆశ్రమనికి రావడం జరిగింది.అప్పల స్వామి ని ఆదిబట్ల పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో వారికి అప్పగించడం జరిగింది.వారి కుటుంబసభ్యులు మాట్లాడుతూ అప్పలస్వామి గురించి చాల రోజులుగా అనేక చోట్ల వెతికాము.అతని ఆచూకీ దొరకలేదని చివరకు అతడు చనిపోయాడు అనుకున్నాము. మానవత ధృక్పదంతో అప్పలస్వామి చేరదీసి అతని కాపాడి మళ్ళీ మాకు అప్పగించిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నాగరాజు,ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు .





## ప్రతి గ్రామంలో బిఎస్పీ జెండా ఎగరవేయాలి బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గ్యార మల్లేష్

**సమ సమాజం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం :** మన గ్రామంలో మనకు ఇళ్ళు ఉన్నట్టే ప్రతీ గ్రామంలో మన %దీూ% పార్టీ జెండా దిమ్మెలు తప్పక ఉండాలి. ఈ రోజు బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, బండరావిరాల గ్రామంలో. దొరల, భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి నాది, పంట నాది మధ్యలో మీ దొరల పెత్తనమేంది అని గర్జించిన తెలంగాణ భావితరాల పోరాట స్ఫూర్తి చాకలి అయిలమ్మ గారి 38వ వర్ధంతి నివాళులు అర్పించి, అదే పోరాట స్ఫూర్తితో ఈ తెలంగాణ లో నూటికి 99 శాతం మందిమి మేమున్నాం 1 శాతం లేని వెలమ దొరల పెత్తనమేందని, గడపకు బి ఎస్ పి ఆర్ ఎస్ పి ఏనుగు గుర్తును ప్రచారం చేసి దొరల గడిలల్లో బందీగా ఉన్న మన తెలంగాణ రాష్ట్రాన్ని చేజిక్కించుకోవాలని. బండరావిరాల గ్రామంలో బీఎస్పీ పార్టీ నూతన జెండా దిమ్మెకు భూమి పూజ చేసి గడప గడపకు వెళ్ళీ బహుజన రాజ్యం వస్తె. ప్రతీ మండలానికి ఉచిత ఇంటర్నేషనల్ స్కూల్, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వస్తాయి.ప్రతీ భూమిలేని పేద కుటుంబానికి ఒక ఎకరం భూమిని పంపిణీ చేసి పట్టా పాసు పుస్తకాలు ఇస్తుంది. చదువుకున్న ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుందనీ ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తప్పకుండా బుద్ధిచెప్పే విధంగా పోరాటాలు చేస్తాం అని చెప్పారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు బండరావిరాల గ్రామాన్ని దత్తత తీసుకున్న తర్వాత పక్కన ఉన్న మూసీ ఎర్రకుంట చెరువు లో గుర్రం టేక్ ఆకు మాత్రం పోయేలా అభివృద్ధి చేశాడని, యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో కూడా ఇలానే దత్తత తీసుకుని ఎలాంటి అభివృద్ధి చేయకపోవడంతో అక్కడి గ్రామ ప్రజలు నిరసనలు తెలిపారని గుర్తు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్యార జగన్,పళ్ళాటి రాములు, ధార యాదగిరి, ప్రధాన ,గోపగాళ్ళ దాస్, ప్రహ్లాద్,చిత్రం కృష్ణ,బంగారి బాలకృష్ణ, ఏర్పులా నందు, బంగారు మైసయ్య, కందికంటి లక్ష్మయ్య,బంగారిగళ్ళ మహేందర్, జోగు స్వామి, చిత్రం బాల్ రాజ్ బండరావిరాల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## మునుగోడులో ఘనంగా మాల కులస్తుల ముత్యాలమ్మ బోనాల పండుగ

**మునుగోడు సెప్టెంబర్ 11 సమ సమాజం:** మునుగోడు మండల కేంద్రంలో మాల కులస్తులు ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు..డప్పు చప్పులతో బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ గాంధీనగర్ నుండి స్థానిక రామాలయం మరియు ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, పాల్గొని పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పెరుమాల్ల కృష్ణయ్య, గాదరి శరణార్థి, గోలి చెన్నకేశవులు, గోలి మారయ్య,ముచ్చపోతుల నర్సింహ, నీరుడు రామలింగయ్య, పెరుమాల్ల నర్సింహ, పెరుమాల్ల రామలింగయ్య, బెల్లం శివయ్య, ముచ్చపోతుల బాలరాజు,రామదాసు, శ్రవణ్, కృష్ణయ్య, శ్రీదర్, శ్రీను, సాయి, శ్రీకాంత్, రమేష్, రాజు, రాజీవ్, ప్రసాధ్ తదితరులు పాల్గొన్నారు..

## బృందావన్ కాలనీ అభివృద్ధికై ౯౦ లక్షలు కేటాయించిన పట్నం ఎమ్మెల్యే కిషన్ రెడ్డి

**ఔటర్ చుట్టూ మెట్రో రైల్ 350 కోట్లతో త్వరలో పని ప్రారంభిస్తున్నట్లు తెలిపిన ఎమ్మెల్యే మంచిరెడ్డి**



**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ , సమ సమాజం:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 11,12,13వ వార్డుల కాలనీవాసుల ఆధ్వర్యంలో బృందావన్ లో ఆత్మీయ సమ్మేళనంకు హాజరైన ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మూడు వార్డుల అభివృద్ధి కోసం అండర్ డ్రాయినేజ్, సిసి రోడ్ల కొరకు 90లక్షల రూపాయలను కేటాయించిన ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు అనంతరం కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటిన ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఏమ్మెల్యే కొండి గారి రాములు,వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు మోహన్ నాయక్, పద్మామల్లేష్ యాదవ్,జెర్కొని బాల్ రాజ్, జెర్కొని రాజు, ఆకుల సురేష్,శంఖర్ నాయక్,కాలనీ పెద్దలు వరికుప్ప యాదగిరి,రాందాస్, కొండిగారి.త్రిలోక్ కుమార్, బృదావన్ కాలనీ వెల్పర్ ఆసోషియన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సెక్రటరీ బాలరాం,దాన్పాల్ రెడ్డి,రాం రెడ్డి,ప్రదీప్ రెడ్డి, జెలందర్,బత్తుల శేఖర్, గోవర్ధన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రాంరెడ్డి, ఆరవింద్,మల్లేష్, వెంకటేష్, రవి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.ద

## పచ్చల సునీత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



**ఇబ్రహీంపట్నం రూరల్ , సమ సమాజం:** బీఆర్ఎస్ లో చేరిన నెర్రపల్లి వార్డు సభ్యులు, 50మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు. ఇబ్రహీంపట్నం మండలంలోని నెర్రపల్లి గ్రామానికి చెందిన వార్డు మెంబర్ పచ్చల సునీత మాదరి 50మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ నుండి భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో గ్రామ, మండల శాఖల ఆధ్వర్యంలో చేరారు.

## ఆశ వర్కర్స్ చలో హైదరాబాద్ ను ఎక్కడికక్కడ అరెస్టు చేసిన పోలీసులు

**సమ సమాజం: మంచాల :** రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేసేందుకు ఆశా వర్కర్స్ తెలంగాణ రాష్ట్ర మంతట నేడు ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని ఆశ వర్కర్ల ను ముందస్తుగా అరెస్టు చేసిన మంచాల పోలీసులు. ఈ కార్యక్రమంలో అరెస్టు అయిన వారిలో శ్యామల రాణి నిర్మల యాదమ్మ అందాలు భారతమ్మ తదితరులు ఉన్నారు.



# మట్టి గణేష్‌లను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడదాం

**- హెచ్ఎండిఏ ఎస్ఇ పరంజ్యోతి**




**హైదరాబాద్‌సమ సమాజం:** పర్యావరణానికి హానికరం కాని మట్టి గణేష్ విగ్రహాలనే ప్రతిష్టించాలని హెచ్ఎండిఏ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఇ ) సిహెచ్. పరంజ్యోతి అన్నారు. నేడు హెచ్ఎండిఏ హెడ్ ఆఫీస్‌లో హెచ్ఎండిఏ – హైదరాబాద్ జిందాబాద్ ల ఆధ్వర్యంలో మట్టి గణేష్‌ల ఉచిత పంపిణి పోస్టర్‌ను విడుదల చేశారు. ఎస్ఇ పరంజ్యోతి మాట్లాడుతూ ఈ ఏడాది లక్ష మట్టి గణపతులను ఉచితంగా పంపిణి చేయడానికి ఏర్పాట్లు చేశామని అన్నారు. హైదరాబాద్ జిందాబాద్ లాంటి స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంక్షేమ సంఘాల ద్వారా విగ్రహాలు పంపిణి చేస్తున్నామని అన్నారు. కీలక కూడళ్లు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు, కొన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా కూడా పంపిణి చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె. వీరయ్య మాట్లాడుతూ పర్యావరణానికి హాని చెయ్యని మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలని అన్నారు. భక్తుల విశ్వాసాలను, సమాజ భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని అందరం మట్టి గణేష్‌లను ప్రతిష్టిద్దాం అని అన్నారు. మానవ సమాజ మనుగడకే ముప్పుగా పరిణమిస్తున్న కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. హైదరాబాద్ జిందాబాద్ గత 8 సంవత్సరాల నుండి రెగ్యూలర్‌గా హెచ్ఎండిఏ సహకారంతో వందలాది కాలనీలలో మట్టి గణేష్‌ల ఉచిత పంపిణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్ర మంలో హైదరాబాద్ జిందాబాద్ ఉపాధ్యక్షులు బి.ఎన్.సుదర్శన్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌రావు, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, సుకుమార్ పాల్గొన్నారు.

# అంతా సంసిద్ధం చేసుకోవాలి

**అన్ని ప్రభుత్వ శాఖ అధికారులకు రాచకొండ కమిషనర్ దిశా నిర్దేశం**

**మీ సమిష్టి కృషి, సమన్వయంతోనే నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించగలం**

**సీపీ డి.ఎస్ చౌహాన్ ఐపీఎస్**



**ఎల్బీనగర్ సమ సమాజం:** నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాలైన భద్రత ఏర్పాట్లు సంసిద్ధం చేసుకోవాలని రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఘనంగా నిర్వహించనున్న గణేష్ నవరాత్రులు మరియు నిమజ్జనానికి చేయవలసిన ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తల మీద రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపీఎస్ నేరేడ్మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం సీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖతోపాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు మరియు సిబ్బంది సమిష్టి కృషి, సమన్వయంతోనే గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించగలమని వారిని ఉద్దేశించి అన్నారు. గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో. సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా గణేష్ ఉత్సవాల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తల మీద చర్చించడానికి వీలుంటుందని, నిమజ్జనం ప్రశాంతంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్య లేకుండా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. గణేష్ విగ్రహ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన సీపీ, పలు చెరువులు, కుంటలు, చిన్న చెరువులు, సరస్సులను నిమజ్జనానికి నోటిఫై చేశామని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వం నోటిఫై చేసి, ఏర్పాటు చేసిన చెరువులు, సరస్సుల్లో మాత్రమే నిమజ్జనానికి భక్తులు రావాలని సీపీ సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో భక్తులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని సీపీ ఆదేశించారు.

నిమజ్జనం సందర్భంగా జి ఎచ్ ఎం సి. అధికారుల సమన్వయంతో ముందుగానే చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్రేన్ ఆగిపోకుండా ఎప్పటికప్పుడు క్రేన్ ఆపరేటర్లు రెడీగా ఉందేవిదంగ చూసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను, మంచినీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. నిమజ్జనానికి చేరుకునే దారుల్లో రోడ్లమీద ఎటువంటి ఆటంకాలు గుంతలు లేకుండా చూడాలని ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే భారీ క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు కావాల్సిన అనుమతులు పోలీసుల నుంచి తీసుకోవాలని, జీహెచ్ఎంసీ సూచనలను పాటించాలని, ఉత్సవాలు పూర్తయ్యే వరకు భక్తులు, నిర్వాహకులు భద్రతా చర్యలు పాటించాలని సీపీ పునరుద్ఘాటించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సహకరించాలని సీపీ కోరారు. ఈ సమావేశంలో యాదద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, రాచకొండ ట్రాఫిక్ డిసిపి 1 అభిషేక్ మహంతి ఐపీఎస్, డిసిపి ఎస్బి బాలస్వామి ఐపీఎస్, ఎస్ఓటి మల్కాజ్గిరి డిసిపి గిరిధర్ ఐపీఎస్, మహేశ్వరం డిసిపి శ్రీనివాస్ ఐపీఎస్, ఎల్బి నగర్ డీసీపీ సాయి శ్రీ, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్. టి, డీసీపీ క్రైమ్స్ అరవింద్, డీసీపీ రోడ్ సేఫ్టీ శ్రీబాలా, ఎస్ఓటి డిసిపి 2 మురళీధర్, రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ రవీందర్ రెడ్డి, ఎల్బీ నగర్

జి ఎచ్ ఎం సి జోనల్ కమషనర్ పంకజ, అడిషనల్ డీసీపీ లు, ఏసిపి లు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల రమేష్ గౌడ్ కుమార్తె వివాహానికి హార్దిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిర్లా ఫౌండేషన్ చైర్మన్ బిర్లా ఐలయ్య

**ఆలేరు సమ సమాజం:** ఆలేరు నియోజకవర్గం లో రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జల్ల రమేష్ గౌడ్ కుమార్తె వివాహానికి గాను నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బిర్ల ఫౌండేషన్ చైర్మన్ బిర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్ వారి చేతుల మీదుగా జల్ల రమేష్ గౌడ్ కుమార్తె వివాహానికి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసుల భాను గోపాల్ పాండు అంబా బాయ్ యాదవ రెడ్డి సౌజన్య గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూతు స్థాయి ఏజెంటు పరిశీలన ఇంటింటా అవగాహన కార్యక్రమం

**ఆలేరు సమ సమాజం:** ఆలేరు నియోజకవర్గం లో రాజపేట మండలం బేగంపేట గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి ఆదేశాల మేరకు మేరా బూత్ ఏజెంట్ కమిటీని వేసి ఇంటింటికి ఓటర్ లిస్టు పరిశీలన అవగాహన కార్యక్రమం నిర్వహించిన రాజపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసుల భాను కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు . బైరి పాండు. మహిళా అధ్యక్షురాలు సౌజన్య. సత్తయ్య సత్యనారాయణ రెడ్డి అక్కిరెడ్డి బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## అక్రమ గుడుంబా దందాను సహించేది లేదు

**నరసింహులపేట సమ సమాజం:** ఆదివారం పక్కా సమాచారంతో అక్రమ గుడుంబా దంధాలు హరికట్టడానికి గంద్రాతి సతీష్ ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో రూపుల తండా నుండి హున్య తండాకి సిబ్బందితో పెట్రోలింగ్ చేయుచుండగా మేరకు హుణ్య తండాకు చెందిన జాటోత్ జమున భర్త రాగ్య మరియు జాటోత్ అనసూయ భర్త సంక్రియా ప్రభుత్వ నిషేధిత గుడుంబాను కాస్తుండగా పట్టుకొని 10 లీటర్లు సారాయిని సీజ్ చేసి పంచనామ చేసి ఆ ఇద్దరి పై కేసు నమోదు చేయడం జరిగింది. ఇంకా పెద్ద ఎత్తున జరిగే గుడుంబా దందాలు అరికట్టడానికి దర్యాప్తు చేస్తున్నాను.

## పెంచికల్ దిన్న ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్ పంపిణి.




**నేరేడుచర్ల సమ సమాజం:** నేరేడుచర్ల మండలంలోని పెంచికల్ దిన్న గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ విద్యార్థులకు క్రీడా దుస్తులు 20 టీ షర్ట్స్ 20 షర్ట్స్ పంపినీ చేసిన యడవెల్లి అజయ్. తాను ఉద్యోగ రిత్య హైదరాబాద్ లో ఉంట్ను తన తండ్రి యడవెల్లి శ్రీను జ్ఞపకార్ధంగా ఈ దుస్తుల పంపినీ చేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుత్ను స్వర్గస్తులైన మా నాన్న జ్ఞాపకార్ధంగా నేను ఈ రోజు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రస్ డొనేట్ చేస్తున్న విద్యార్దులు క్రీడలలలో రాణించాలని అలాగే క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి రాఘవరెడ్డి, పి.ఈ.టి హుస్సేన్ , మరియు అరుణ్, నరేష్, రాహుల్, సందీప్, రఘు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం శక్తితో ఎదగాలి:జెడ్పీటీసీ సరిత రవికుమార్ గౌడ్.

**గుర్రంపోడు: సమ సమాజం:** యువత స్వయం శక్తితో ఎదగాలని గుర్రంపోడు మండల జెడ్పీటీసీ గాలి సరిత రవికుమార్ గౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డు నందు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ కే ఫ్యామిలీ రెస్టారెంట్ ను స్థానిక సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియాతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధిని ఎంచుకొని జీవితంలో స్థిరపడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తగుళ్ల సర్వయ్య యాదవ్,జాల చిన్న సత్తయ్య యాదవ్,మేడి వెంకన్న, రేపాక లక్ష్మీపతి,కామల్ల రాములు,షేక్ మదార్,తరి రమేష్ శివర్ల శేఖర్,రెస్టారెంట్ ప్రొప్రైటర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాల కుల నూతన కమిటీ ఎన్నిక



**తొర్రూర్ సమ సమాజం:** శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాల కుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ సంఘం అండగా ఉండి పలు సమస్యలను పరిష్కరిస్తామని, అన్నివేళలా మాల కుటుంబాలకు అండగా నిలిచి వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని ఈ కమిటీని నిర్ణయించడం అయినది ఈ కమిటీ వివరాలు సలహాదారులు: గారె నర్సయ్య, గారె యాకన్న, గారె మల్లేష్, గారె శ్రీను . గౌరవ అధ్యక్షులు: గారె వీరస్వామి. అధ్యక్షులు: గారె అనిల్ ప్రధాన కార్యదర్శి: బూర్గుల రవి వర్మ,కోశాధికారి: గారె సందీప్, ఉపాధ్యక్షులు: గారె శేఖర్, గారె మల్లేష్,సంయుక్త కార్యదర్శులు: బైరు సతీష్, బొటమంచి ఉపేందర్ సాంస్కృతిక కార్యదర్శులు: గారె సురేష్ , గారె అరవింద్ క్రీడా కార్యదర్శులు : గారె శివ కిరణ్, గారె ఉమేష్, ఆర్గనైజర్లు :గారె భరత్, గారె రాజు (పల్ల ) గారె రాజు సభ్యులు: గారె మహేష్, గారె గణేష్ గారె యాకన్నా శివ గారె సాయిరాం గారె ఆర్యన్ గారె జస్వంత్ మిగితా సభ్యులందరితో ఎన్నుకోవడం జరిగింది.

## ఎమ్మెల్యే పైళ్ల గెలుపు ఖాయం

**సెప్టెంబర్ సమ సమాజం:** భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి వరుసలో ముందంజలో ఉందన్న భావం పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి చేయంగా పనిచేస్తున్నటువంటి గౌరవ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి గారు ముచ్చటగా మూడోసారి ఘనవిజయ పథకం ఎగిరేయడం ఖాయమని బిఆర్ఎస్ మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు ఆశాభావం వ్యక్తం చేస్తూనారులి

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in